

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 17 సెప్టెంబర్ 2025 పేజీలు : 10




## పరిశ్రమలకు పేర్లు లేకుండా సీడ్ పరిశ్రమలు...

సీడ్ పరిశ్రమల కు ట్రాన్స్పోర్ట్ లారీలు రావాలంటే పరిశ్రమలకు బయట పేర్లు ఏర్పాటు చేయకపోవడంతో తప్పుదోవ వట్టి గ్రామాల్లోకి వస్తున్న భారీ వాహన ట్రాన్స్పోర్ట్ లారీలు

అధికారులు మీనమేషాలు లెక్కపెడుతూ నెల నెలకు మహాప్రసాద్నాలు పుచ్చుకుంటున్నట్లు అధికారులపై పలు విమర్శలు?

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక పరేషాన్



TGMDC SAND BAZAAR
Telangana Mineral Development Corporation (TGMDC)
Department of Industries & Commerce

Sri. A. Revanth Reddy, Hon'ble Chief Minister, Government of Telangana
Sri. Gaddam Vivek Venkatswamy, Hon'ble Minister for Mines & Geology, Government of Telangana
Sri. Anil Kumar Eravathri, Hon'ble Chairman, TGMDC Ltd.

HOME | SAND BAZAAR BOOKINGS | DOORSTEP DELIVERY - STOCKYARDS | MY ORDERS | VERIFY PAYMENT STATUS | MY ACCOUNT

User ID :

OWN TRANSPORT BOOKING

| Action | District | Sand Bazaar | Sand Unit Price (Rs.) | Available Quantity (MT) |
|---|---|---|---|---|
| Select | JAGITHYAL | Jagityal SB coarse | 1,400.00 | 1,000.00 |
| Select | KHAMMAM | Kusumanchi SB Fine | 1,300.00 | 196.00 |
| Select | RANGA REDDY | Vattinagulapally SB Coarse | 1,600.00 | 9.00 |
| Select | RANGA REDDY | Vattinagulapally SB Coarse SCap | 1,600.00 | 100.00 |

2025 ©Copyright © SSMMS All Rights Reserved.

Designed & Developed By TGOnline

గత పది రోజులుగా ఆన్లైన్ లో కనిపించని అందోల్ సాండ్ బజార్

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం కేటాయిస్తున్న ఇసుక అంతంత మాత్రమే

ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు

# కోడూరు రోడ్డుకు మోక్షమెప్పుడో



**అధ్వాన్నంగా చిన్నకోడూరు ఇల్లంతకుంట రోడ్డు నరకం చూస్తున్న ప్రజలు.. రెండేళ్ల నుండి తప్పని తిప్పలు**



2

# పరిశ్రమలకు పేర్లు లేకుండా సీడ్ పరిశ్రమలు...

**– సీడ్ పరిశ్రమల కు ట్రాన్స్పోర్ట్ లారీలు రావాలంటే పరిశ్రమలకు బయట పేర్లు ఏర్పాటు చేయకపోవడంతో తప్పుదోవ పట్టి గ్రామాల్లోకి వస్తున్న భారీ వాహన ట్రాన్స్పోర్ట్ లారీలు**

**– అధికారులు మీనమేషాలు లెక్కపెడుతూ నెల నెలకు మహాప్రసాద్నాలు పుచ్చుకుంటున్నట్లు అధికారులపై పలు విమర్శలు?**



**మనోహరాబాద్, సెప్టెంబర్ 16,( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా టి జి ఐ ఐ సి కళ్ళ కాల్, పారిశ్రామిక వాడలో పేరుకే పరిశ్రమలు గోదాములు ఏర్పాటు చేసి ఆ పరిశ్రమలకు పేర్లు ఏర్పాటు చేయకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ట్రాన్స్పోర్ట్ భారీ వాహనాలు గ్రామాల్లోకి రావడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది మంగళవారం, క్యాంటీనర్ భారీ వాహనం చిన్న రోడ్డుపై వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లను గుంతల మయంగా మారి ప్రయాణం ప్రమాదకరంగా అన్నట్లుగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటికీ మూలం పరిశ్రమల ఆరుబయట పేరు లేకపోవడం గోదాములకు బయట ద్విచక్ర వాహనదారులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమలకు పేర్లు ఏర్పాటు చేయకుండా కొన్ని పరిశ్రమలకు గేట్లకు తాళాలు వేసి లోపల ఏం అక్రమంగా తయారు చేస్తున్నారో అన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. అధికారులకు మహాప్రసన్నాలు నేల నేల ముట్టజపుతున్నట్లు పరిశ్రమలో పనిచేసే కార్మికులు మీడియాతో తెలుపుతూ ఇంత పారిశ్రామిక వాడైనా ఇంత ఘోరమా అని తమ గోడు విలపించుకుంటున్నారు. స్థానిక అధికారులు ఇతర శాఖలో పనిచేస్తూ మీనమేషాలు లెక్కపెడుతున్నారని పాల్పూరు వాపోతున్నారు. ఇలానే పరిశ్రమలకు ఆరుబయట ఎలాంటి పేర్లు లేకపోవడంతో పరిశ్రమ లోపల నకిలీ విత్తనాలు కానీ ఇతర ఫుడ్ సంబంధించి కానీ చెప్పుకుంటూ పోతే ఇంకెన్నో నకిలీ తయారీ దందాలుగా పారిశ్రామికవేతలు కోట్లల్లో డబ్బులు గడిస్తూ కార్మికులతో 12 గంటలు వెట్టి చాకిరి చేయించుకొని వారికి ఇచ్చే జీతం నెలకు 12 వేల రూపాయలు మాత్రమే అని ఎలాంటి ఈఎస్ఐ పిఎఫ్ లేకుండా గొడ్డు చాకిరి చేయించుకుంటున్నారని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. రికార్డు తేగానే డొక్కాడని కార్మికులు అని తప్పదు అన్నట్లుగా సీడ్ పరిశ్రమలు ఇతర పరిశ్రమలలో పనిచేయక తప్పదం లేదని ఆవేదన చెందుతున్నారు.. ఓ పక్క లేబర్ అధికారులు మరో పక్క పొల్యూషన్ అధికారులు పరిశ్రమలకు సంబంధించిన ఆయా శాఖల అధికారులే ఎంచక్కా ఏసీ రూములో కూర్చొని అందిన కాడికి దండుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

## కోడూరు రోడ్డుకు మోక్షమెప్పుడో

**చిన్నకోడూరు సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి):** గోతులమయంగా మారిన రోడ్ల తో ప్రజల నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మరమ్మతులకు నోచుకోక పోవటంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి.మండల కేంద్రమైన చిన్నకోడూరు నుండి అల్లిపూర్ వెళ్ళే దారి ప్రజల పాలిట నరకంగా మారింది.అరగజానికొక గుంతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ముఖ్యంగా రైతులు అవస్థలు పడుతున్నారు. చిన్న వర్షం పడ్డ రోడ్డుపై ఏర్పడ్డ గుంతల్లోకి నీరు చేరి చెరువును తలపిస్తున్నాయి. ఈ రోడ్డుపై నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. సిద్దిపేట నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా, కరీంనగర్ జిల్లాల ప్రజలు ఈ రోడ్డు పైనుండి రాకపోకలు సాధిస్తుంటారు. ముఖ్యంగా సిద్దిపేట రాజన్న సిరిసిల్ల జిల్లాల రైతులు పండించిన కూరగాయలను ఇతర పంటలను అమ్ముకునేందుకు ఈ రోడ్డుపై నుండి సిద్దిపేట పట్టణానికి వెళ్తుంటారు.అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యార్థులతో పాటు పొట్టకూటి కోసం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జీవనోపాధి కోసం ప్రతిరోజు వందల మంది వెళ్తుంటారు.రోడ్డు అధ్వాన్నంగా మారడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుండగా, వాహనాలు రిపేర్లు వస్తున్నాయని వాటి రిపేర్లకు తాము చేసిన కష్టమంతా ఖర్చై పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు రైతులు మరోవైపు ఆయా గ్రామాలలో విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా ఈ రోడ్డుపై ప్రయాణం చేయాల్సిందే దీంతో ప్రతినిత్యం ఇబ్బందులకు గురవుతున్నామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతల రోడ్లపై ప్రయాణం చేస్తూ ఇబ్బందులు తట్టుకోలేక చిన్నకోడూరు పెద్ద చెరువు కట్టపైనుండి ప్రయాణం సాగిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్నకోడూరు నుండి అల్లిపూర్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఏం డి ఆర్ నిధులలో భాగంగా సిద్దిపేట నుండి కిష్టాపూర్ వరకు 23 కిలోమీటర్లకు గాను రూ.172 కోట్లను మంజూరు చేశారు. అందులో భాగంగా సిద్దిపేట నుండి మెట్టుబండల వరకు కాసింత పనులు జరిగినా చిన్నకోడూరు నుండి కిష్టాపూర్ వరకు జరగాల్సిన రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి వదిలేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఏ ఒక్కరు ప్రజల కష్టాలను పట్టించుకోపోవటం తో రోడ్డు విస్తరణ పనులు పూర్తిగా నిలిచిపోయి ప్రజలకు మరింత ఇబ్బందులు ఎదురయ్యాయి. గత రెండున్నర ఏళ్ల నుంచి ఇబ్బందులు పడుతుంటే తమ గోస ఎవరికి పట్టదా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికయినా ప్రజా ప్రయోజనాలను గుర్తించి గుంతల రోడ్డులో మరమ్మత్తులు చేపట్టి రాక పోకలు సాఫీగా సాగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి**

**గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి.. చిన్నకోడూరు**



గుంతల రోడ్లతో తరచు ప్రమాదాలు జరిగి గాయాలపాలవుతున్నాం.ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. ప్రజల ఇబ్బందులను, ముఖ్యంగా రైతుల అవసరాలను గుర్తించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలి.

**పనులను పునరుద్ధరించాలి.**

**కాముని శ్రీనివాస్**

**భారస మండల పార్టీ అధ్యక్షులు**



రోడ్డు నిర్మాణ పనులను పునరుద్ధరించి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలి.గత ప్రభుత్వంలో ప్రారంభమైన రోడ్డు నిర్మాణ పనులు అర్థాంతరంగా ఆగిపోవడం వల్ల ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించి నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలి.

**వాహనాలు రిపేర్లు వస్తున్నాయి**

**కంకణాల వెంకటేష్ రైతు**



పెద్ద పెద్ద గుంతలతో రోడ్డు ధ్వంసం అయింది.చిన్నకోడూరు, సిద్దిపేటకు వెళ్ళాలన్న ఇదే రోడ్డు నుండి వెళ్లాలి.దీంతో ద్విచక్ర వాహనాలు రిపేర్లు వస్తున్నాయి.మా కష్టమంతా వాహనాల రిపేర్లకు పోతున్నాయి. వెంటనే రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలి.

## నేడు జోగిపేట లో మెగా రక్తదాన శిబిరం




**అందోలు, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆందోలులో నేడు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి శ్రేణులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశ ప్రధాని, భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో బుదవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువకులు సేవా గుణాన్ని చాటుకోవడానికి రక్తదానం చేయుటకు ముందుకు రావాలని బిజెపి శ్రేణులు కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేత



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 16:**లయన్స్ క్లబ్ నర్సాపూర్ వారు నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమంలో శివ్వంపేట మండలంలోని చెంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వి, సంతోష్ కుమార్ గుప్తా, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్, నారాయణరావు, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఏ, జ్యోతి ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల విద్యాధికారి బుచ్చానాయక్, కేజీవీబీ ప్రిన్సిపల్ మంజుల, లయన్స్ క్లబ్ నర్సాపూర్ అధ్యక్షులు ఎం, రాఘవేందర్ రావు సెక్రటరీ ఎన్, అశోక్ కుమార్, కన్వీనర్ బుచేశ్ యాదవ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

**?జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16** 108 సిబ్బంది ప్రజల కు ఎల్లప్పుడూ అందుబాటులో వుండాలని జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్ అన్నారు. మంగళవారం కౌడిపల్లి లో 108 వాహనాన్ని జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు మందుల ను పరిశీలించారు. జిల్లాలో వైరల్ ఫీవర్ కేసులు అధికం రావడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు .యాక్సిడెంట్ ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించాలన్నారు. సిబ్బంది పనితీరును అభినందించారు ఈ కార్యక్రమంలో ఈ ఎం టి రాములు, పైలెట్ జీవన్, ఉన్నారు.

# యువత రాజకీయాల వైపు ఆసక్తి చూపాలి

- ఈనెల 20 , 21న రాజకీయ శిక్షణ తరగతులు
- రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ
- మేడ్చల్ డీసీపీ పి.మధుకర్ స్వామి



**దుబ్బాక సెప్టెంబర్ 16,( ప్రజా జ్యోతి)** యువత రాజకీయాల వైపు అడుగులు వేసినప్పుడే దేశం బాగుంటుంది అని మేడ్చల్ డీసీపీ మధుకర్ స్వామి అన్నారు.ఈ నెల 20, 21న దుబ్బాకలోని రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న రాజకీయ నాయకత్వ శిక్షణ తరగతుల పోస్టర్ ను మంగళవారం అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కూకట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు చూడాల్సిన బాధ్యత యువత పై ఉంటుందని తెలిపారు. యువత రాజకీయాలే కాకుండా విద్యా ఉద్యోగాలు, వ్యాపార రంగంలో స్థిరపడడానికి అఖిల రాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. రాజకీయ నాయకత్వ శిక్షణ తరగతులకు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ తో పాటు మరికొంత మంది నిష్ణాతులైన మోటివేటర్స్ హాజరవుతున్నారని, వారిచ్చే మోటివేషన్ తరగతులతో యువత స్ఫూర్తి పొందాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యే యువత పోస్టర్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్ ద్వారా ఎన్ రోల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త చింత రాజు, చింత నాగేందర్ , వేనిశెట్టి సుభాష్ , పడకంటి రాజు , బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మంద అనిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నర్మేట ఏసురెడ్డి, బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి వ్యాపరవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల వివరాలను వెంటనే ఆన్లైన్ చేయాలి

.. అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 16, ( ప్రజా జ్యోతి ) :** పేదోడి సొంతింటి కలను సహకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ధర్మారం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆమె పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులతో ఆమె నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలు చేసే లబ్ధిదారులకు విడతల వారీగా ఐదు లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇండ్ల నిర్మాణం చేస్తున్న లబ్ధిదారుల వివరాలను వెంటవెంటనే ఆన్లైన్ చేయాలని అధికారులకు సూచించారు. ఇంటి నిర్మాణ బిల్లులో జాప్యం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఆమె వెంట ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎంపీఓ ఫహీం, ఏఈ భవాని తోపాటు తదితరులున్నారు.

# జిల్లా స్థాయి వ్యాసరచన, డిబేట్ పోటీలు



**సిద్దిపేట, సెప్టెంబర్ 16 , (ప్రజాజ్యోతి):** వారధి ఫౌండేషన్ సౌజన్యంతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా స్థాయి వ్యాసరచన, డిబేట్ పోటీలు జడ్పీహెచ్ఎస్ ఇందిరా నగర్ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో వ్యాసరచన విభాగంలో పదకొండు మండలాల నుండి పదకొండు పాఠశాలలు, డిబేట్ విభాగంలో తొమ్మిది మండలాల నుండి తొమ్మిది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. డిబేట్ విభాగంలో ప్రథమ స్థానం జెడ్పీహెచ్ఎస్ ఇందిరా నగర్ ద్వితీయ స్థానం టీజీ ఎంఎస్ లచ్చపేట తృతీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ చింతమడక వ్యాసరచన విభాగంలో ప్రథమ స్థానం జెడ్పీహెచ్ఎస్ ఘనపూర్,ద్వితీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ గుర్రాలగొంది తృతీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ ఐక్రీ చెప్యాల లు కైవసం చేసుకున్నాయి.ఈ సందర్భంగా ఇంచార్జ్ హెడ్మాస్టర్ శ్రీనాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కమ్యూనికేషన్ స్కిల్స్‌ను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. సోషల్ స్టడీస్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పూర్ణచందర్ రావు విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మామిండ్ల లక్ష్మరెడ్డి, రాదారి నాగరాజు, శ్రీకాంత్, నవీన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగాంతం చేయండి

- అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై ఆగ్రహం వ్యక్తం
- జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని, త్వరితగతిన నిర్మాణాలు పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు పాలనాధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. మంగళవారం దుబ్బాక మున్సిపాలిటీ లోని 6, 15వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆమె పరిశీలించింది. ఈ సందర్భంగా జిల్లాలో దుబ్బాక మున్సిపల్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చాలా వెనకబడి ఉందని అసహనం వ్యక్తం చేసింది. ఇళ్ల నిర్మాణాల కోసం ముగ్గులు పోసి, పనులు ఆపిన వారితో వారం రోజుల్లోగా బేస్మెంట్ స్థాయి వరకు పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించింది. ఇళ్ల నిర్మాణాల కోసం ఇసుక కోరత లేకుండా రెవిన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అంతకు ముందు ఐవోసీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించింది. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్, వార్డు అధికారులు జ్యోతి, శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న పెంకుటిల్లు కూలి వృద్ధ దంపతులకు గాయాలు.

గాయపడిన దంపతులను అంబులెన్స్ ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు.



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 16:** ప్రజా జ్యోతి భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలో పాత పెంకుటిల్లు కూలిన ఘటన మండల కేంద్రంలోని చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇంట్లో నివసిస్తున్న వృద్ధ దంపతులు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ అది వేణుగోపాల్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు వెంటనే వారిని బయటకు తీసి అంబులెన్స్ సాయంతో గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఎస్సై గంగధర అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వరుసగా కురుస్తున్న వర్షాల వలన ఇల్లు గోడలు బలహీనపడి తెల్లవారుజామున కూలిపోయాయి.దాంతో ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులు శిథిలాల కింద చిక్కుకున్నారు. వారి కేకలు విని మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు.వైద్యులు తెలిపిన ప్రకారం బాధితులకు సాధారణ రక్త గాయాలే ఉన్నాయని ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు.ఇదే సమయంలో అధికారులు వర్షాల ప్రభావంతో బలహీనంగా మారిన పాత ఇళ్ళను గుర్తించి, నివాసులను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి





**యువత చెడు అలవాట్లకు స్వస్తి చెప్పాలి**

**సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**తొగుట సిఐ షేక్ లతీఫ్**

**బేగంపేట ఎస్సై మైహిపాల్ రెడ్డి**

**రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** .పోలీసుకళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం సోమవారం రాత్రి సిద్ధిపేట జిల్లా బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తొగుట సిఐ లతీఫ్, బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో కూడా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని ఎక్కడికి వెళుతున్నారు ఎవరెవరితో తిరుగుతున్నారు అని ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డి అడిక్షన్ సెంటర్లో చికిత్స మరియు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఇప్పుడే వస్తాము తక్కువ దూరం కదా అని హెల్మెట్ పెట్టుకోకుండా అశ్రద్ధ చేయవద్దు, రోడ్డు ప్రమాదం ఎవరికి ఎప్పుడు ఎలా జరుగుతుందో ఎవ్వరూ ఊహించలేరు, ఎంత పెద్ద రోడ్డు ప్రమాదమైన తలకు దెబ్బతలగకుండా ఉంటే బతికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు రోడ్డు విశాలంగా అయినందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని. సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు. ఆన్ లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దుచెరువులు కుంటలు వాగులు, వంకలు నిండి ఉన్నందున పిల్లలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, రత్నం, శ్రీనివాస్, సిద్ధులు, శైలజ నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువతి యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# 17న భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణలో పాల్గొనండి

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

**శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగును**

**రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** ఈ నెల 17న భద్రాచల దేవస్థానంలో శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రాన్ని (పునర్వసు) పురస్కరించుకొని బుధవారం ఉదయం భద్రాచల దేవస్థానం ఆధ్వర్యంలో భద్రగిరి ప్రదక్షణ ఉంటుందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భకరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరు వేలాదిగా పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలన్నారు. రామనామం అజేయమైందని శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. రామ నామాన్ని మించిన నామం ప్రతిరోజు రామ నామాన్ని లిఖించి తరించాలన్నారు.



# సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన .



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 16:** ప్రజా జ్యోతి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు సూరంపల్లి గ్రామంలో సాంస్కృతిక సారధి కళాకారులు ఆట పాటలతో ప్రదర్శన ఇచ్చారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు సూరంపల్లి గ్రామంలో కళాకారులు ఆటాపాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలు, పరిసరాల పరిశుభ్రత,డ్రగ్స్ నియంత్రణ,మత్తు పదార్థాల దుష్పరిణామాలు,పిల్లలు సెల్‌ఫోన్లు అధికంగా వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు, ప్లాస్టిక్ వినియోగ నిషేధం,వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్న సందేశాన్ని పాటల ద్వారా ప్రజలకు చేరువ చేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు ఆస రామారావు,బిట్ల ఎల్లయ్య,కమ్మరి నర్సయ్య,తుమ్మల ఎల్లయ్య, సూరంపల్లి శేఖర్ తదితరులున్నారు.

# దుంపలపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** దుంపలపల్లి లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం భాద్రపద మాసం కృష్ణ పక్షమి, అష్టమి తిథి రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుంది. అందులో భాగంగా దుంపలపల్లి లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఈ వేడుకలను నిర్వహించారు. ప్రధానంగా దుంపల పల్లి గ్రామానికి చెందిన మద్ది వంశీయులందరికీ లక్ష్మీనారాయణ ఇలవేల్పుగా ఉన్నాడు. తమ ఇంటి దైవమైన లక్ష్మీనారాయణ సేవలో తరించాలన్న భావనతో మద్ది వంశీయులంతా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ ఉత్సవమూర్తిని శ్రీకృష్ణుని రూపంలో అలంకరించి, విశేష పూజలు, భజనలు నిర్వహించారు. మద్ది వెంకటేశం, మద్ది రమేష్, మద్ది బాలకిషన్, మద్ది సంతోష్, మద్ది పెద్ద శ్రీనివాస్, చిన్న శ్రీనివాస్ కుటుంబాలు ఈ ఉత్సవంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమాలకు వైదిక నిర్వాహకులుగా కొమాండూరి వేదాంత చారి, శ్రీధర్ వ్యవహరించారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభానికి పూర్తి ఏర్పాట్లు.

**తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**



**నంగునూరు సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని నర్మెట గ్రామంలో 300 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తయ్యాయి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగ రాఘవరెడ్డి అన్నారు మంగళవారం నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్మెట్ట గ్రామంలో 300 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆయిల్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించడం జరిగిందన్నారు ఫ్యాక్టరీ ప్రారంభానికి సిద్ధంగా ఉంది ఈ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు ఈ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వల్ల ఆయిల్ ఫామ్ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఈ ఫ్యాక్టరీలోనే ఆయిల్ తయారై బయటకు వెళ్లడం జరుగుతుందన్నారు అంతకు ముందు ఫ్యాక్టరీ ఆవరణలో నిర్మించిన ఎఫ్ ఎఫ్ బి ర్యాంపును రాష్ట్ర ఆయిల్ఫెడ్ చైర్మన్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫైడ్ అధికారులు ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి ఫ్యాక్టరీ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

## రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

**సిద్దిపేట, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** సమాచార హక్కు చట్టం 2005ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర సమాచార కమిషనర్లు దేశాల భూపాల్, పి.వి. శ్రీనివాస్ రావు, అయోధ్య రెడ్డి, మెహసీనా పర్వీన్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ లు పాల్గొన్నారుదఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో తక్కువ దరఖాస్తులు పెండింగులో ఉండటం అభినందనీయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పదిహేడు వేల దరఖాస్తులను పరిష్కరించి జీరో చేయాలనే లక్ష్యంతో జిల్లాల పర్యటనలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో సుమారు ఒక లక్ష యాభై వేల మంది ఆర్టిఐ ద్వారా సమాచారాన్ని కోరుతున్నారని చెప్పారు. తెల్ల రేషన్ కార్డు దారులు ఉచితంగా సమాచారం పొందగలరని, ఇతరులు పది రూపాయలు కోర్ట్ ఫీ చెల్లించి సమాచారాన్ని పొందవచ్చని వివరించారు. ప్రతి కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ,అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లు సమయానికి స్పందించి, హార్డ్ కాపీ, సాఫ్ట్ కాపీ లేదా నేరుగా పరిశీలించే అవకాశం కల్పించాలని సూచించారు. పౌర సేవల వివరాలు, అధికారులు ఎవరు అనే సైన్‌బోర్డులు కార్యాలయాల్లో ఉండాలని అన్నారు. దరఖాస్తుదారుడు కోరిన సమాచారం ఆలస్యం లేకుండా అందించాలని, ప్రజల్లో అనవసరపు అనుమానాలకు తావు లేకుండా చూడాలని సూచించారు. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లు ఇచ్చిన సమాచారం సంతృప్తికరంగా లేకపోతే ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం ఉందని అవగాహన కల్పించారు.



జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి ఆర్టిఐ చట్టం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా అధికారులు చట్టంపై సంపూర్ణ అవగాహన పెంపొందించి, దరఖాస్తుదారులకు సమయానికి సమాచారం అందించాలని సూచించారు. ఈ రోజు కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉన్న వంద డెబ్బై ఆర్టిఐ అప్పీల్ కేసులను రాష్ట్ర కమిషన్ ప్రత్యేక హియరింగ్‌లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. దేశాల భూపాల్, అయోధ్య రెడ్డి, మెహసీనా పర్వీన్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఆర్టిఐ చట్టం ప్రజలకు సమాచారం అడిగే వజ్రాయుధమని పేర్కొన్నారు. అధికారులు ఆలస్యం చేస్తే లేదా తప్పుడు సమాచారం ఇస్తే చట్టంలోని ఇరవై ఒకటి, ఇరవై రెండు సెక్షన్ల ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భారతదేశం ఆర్టిఐ అమలులో ప్రపంచంలో ఎనిమిదవ స్థానంలో ఉందని, తెలంగాణ మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, ఏసీపీలు, ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులు, ప్రభుత్వ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఓజోన్ పొరను కాపాడుకుందాం






## గీతంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ఓజోన్ పొర భూమిపై జీవరాశిని అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించే సహజ కవచం. దాని పరిరక్షణ అత్యవసరం అని అవగాహన కల్పించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మంగళవారం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించింది,ఓజోన్ పొర క్షీణత వల్ల పర్యావరణానికి కలిగే ముప్పులను గుర్తు చేస్తూ, ఆ పొరను కాపాడుకోవడమే కాకుండా, వాతావరణ స్థిరత్వాన్ని కాపాడేందుకు అందరూ కృషి చేయాలనే సందేశంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు ఓజోన్ క్షీణించే పదార్థాలను (ఓడీఎస్) దశలవారీగా తొలగించడం, భూమిని హానికర యూవీ వికిరణాల నుంచి రక్షించడం లక్ష్యంగా 1987లో రూపొందిన మాంట్రియల్ ప్రోటోకాల్ వార్షికోత్సవాన్ని ఈ సందర్భంగా పునరుద్ధరించుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ రంధి ఉమాదేవి, డాక్టర్ టి.బి. పాత్రుడు సమన్వయంతో సైన్స్ విద్యార్థులు రుద్రారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు చర్మ క్యాన్సర్, కంటి రుగ్మతలు వంటి వ్యాధులను కలిగించే ప్రమాదకర యూవీ కిరణాల నుంచి జీవరాశిని రక్షించడంలో ఓజోన్ పొర కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఓజోన్ క్షీణించే పదార్థాలను తొలగించడం వల్ల వాతావరణ మార్పుల ప్రభావం తగ్గుతుందని, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను తగ్గించడంలో ఇది సహాయపడుతుందని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు,పర్యావరణ పరిరక్షణ, వాతావరణ స్థిరత్వం, స్థిరమైన అభివృద్ధి మధ్య అనుబంధాన్ని గుర్తించి, పాఠశాల విద్యార్థులు పర్యావరణ అనుకూల జీవనశైలిని అలవరచుకోవాలని ప్రోత్సహించారు. సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తూ పాఠశాల విద్యార్థులతో పర్యావరణ నేపథ్య చిత్రలేఖన పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ విద్యార్థులు,ప్రొఫెసర్,లు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యం

ప్రజలకు శాపం



**చిన్నకోడూరు సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి)** అధికారుల అలసత్వం ప్రజలకు శాపంగా మారింది. మండల కేంద్రం లో నిర్వహిస్తున్న రైల్వే పనులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. బ్రిడ్జి కింద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం చేస్తుండడంతో చిన్న వర్షానికైనా నీరు చేరుతుంది. అదేవిధంగా నెమ్మదిగా నడుస్తున్న నిర్మాణ పనులతో నిత్యం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండల కేంద్రం నుండి సిద్దిపేటకు వెళ్లే ప్రధాన రోడ్డు కావడం దీనికి తోడు పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

ండిఐఈఓ కె.రవీందర్ రెడ్డి



**బెజ్జంకి సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి):** విద్యార్థుల హాజరు శాతం పెంచాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవీందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం రోజున ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు కళాశాలలో ప్రతి క్లాస్ రూములో సీసీ కెమెరాలతో "ముఖ గుర్తింపు విధానం" ద్వారా హాజరు నమోదు చేయడం జరుగుతుందన్నారు. విద్యా భోధనపై సమీక్షించి, కళాశాలలోని సౌకర్యాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవస్వామి, సదానందం, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా కృష్ణాష్టమి వేడుకలు



**తొగుట సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** శ్రీ వైష్ణవ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గల శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాయరావు అరుణ రఘుపతిరావు, ఆలయ అర్చకులు రామకృష్ణాచార్యుల ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం స్వామివారికి తిరుమంజలి సేవ, అభిషేక కార్యక్రమం, ఊయల సేవ, అఖండ భజన కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమం లు నిర్వహించారు. మంగళవారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి గోపాల కాలువల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సాంప్రదాయ బద్దంగా ఆట పాటలతో కార్యక్రమం లో పాల్గొన్నారు. యువకులు ఉత్సాహం గా పాల్గొని ఉట్లు కొట్టారు. పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సస్యశ్యామలం కావాలని స్వామి వారిని వేడుకున్నారు.

# ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు.

ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న హౌసింగ్ ఏఈ బసవప్ప.



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 16: ప్రజా జ్యోతి** పేదవారి ఇంటి కల నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలో 311 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారు. 311 మందిలో 302 మంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతుండగా స్లాబ్ స్థాయిలో 6 ఇండ్లు, గోడల స్థాయిలో 12 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో 72 ఇళ్లు నిర్మాణాలు జరుగుతుండగా కొంత మంది లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలు సడలించాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇస్తామన్న రూ.5 లక్షలు ఇచ్చినా సరే కానీ పెద్ద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు సరిపోదని, ఇందిరమ్మ ఇంటికి అదనపు గదులు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. పనులు చురుగ్గా సాగుతున్నప్పటికీ లబ్ధిదారుల్లో ఇప్పటి వరకు 90 మంది మాత్రమే రూ. లక్ష చొప్పున బిల్లులు వచ్చినట్టు తెలిపారు.ఇంటి నిర్మాణం జరిగిన వరకు రావాల్సిన బిల్లులు వెంట వెంటనే ఇవ్వాలని కోరారు.త్వరగతిన బిల్లులు ఇస్తే మిగిలిన నిర్మాణ పనులు మరింత వేగవంతం చేస్తామని అంటున్నారు లబ్ధిదారులు.

# జిల్లా విద్యాశాఖలో అవకతవకలు

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం



**సిద్దిపేట, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి ):**సిద్దిపేట జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకలపై వెంటనే దర్యాప్తు జరిపించాలని బోనగిరి అశోక్ మాదిగ తీవ్రంగా డిమాండ్ చేశారు. బెజ్జంకి మోడల్ స్కూల్లో ఎస్సీ జనరల్‌కు కేటాయించిన ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగాన్ని రెడ్డి వర్గానికి చెందిన వారికి కేటాయించడం ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బయ్యారం కనక రెడ్డి వద్ద సరైన విద్యార్హతలు లేవని, అతని సర్టిఫికెట్లు నకిలీవని అశోక్ మాదిగ ఆరోపించారు. విద్యార్హతలపై అనుమానాలు ఉన్నప్పటికీ, జిల్లా విద్యాధికారి పెడచెవిన పెట్టారని అశోక్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా అదే అధికారికే బదిలీ చేయడం మరింత అన్యాయమని అన్నారు. న్యాయం జరగకపోతే ఈ విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని, కూడా అవసరమైతే కోర్టులో న్యాయపోరాటం చేస్తానని బోనగిరి అశోక్ మాదిగ హెచ్చరించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి





బెజ్జంకి సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి): మండలంలోని బెజ్జంకి, ఎల్లంపల్లి, దేవక్కపల్లి, తలారివానిపల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన ఐలేని మనెవ్వ, సంగెం రాజేందర్, తాళ్ల రాజవ్వ, మెండె కొమురయ్య, తాటి జ్యోతి కుటుంబాలను మంగళవారం రోజు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాసరెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, యూత్ ప్రెసిడెంట్ కర్రావుల సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, రావుల నర్సయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, మచ్చ కుమార్, బైర సంతోష్, లింగాల శ్రీనివాస్, రొడ్డ మల్లేశం, బొనగం రమేష్, బోనగిరి రూపేష్, సంగెం మధు, ఒంటెల సంపత్ రెడ్డి, సంజీవ రెడ్డి, పంజాల అజయ్, ఎలిగే సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వివోఏ లకు అవగాహన సదస్సు



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 16,( ప్రజా జ్యోతి ) :** గ్రామ సంఘాము లోని బుక్స్ నిర్వహణ,ఆడిట్ నిర్వహణపై సంఘల యొక్క ఆర్థిక లావాదేవీలను సక్రమంగా నిర్వహించాలని( డి ఎం జి) సిబిఓ ఆడిటర్ వేణు గోపాల్, ఏపీఎం లక్ష్మీనరమ్మ లు అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఐకెపి వివో ఏ ల కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక నిర్వహణ, సంఘం నిర్మాణం వాటి యొక్క ఆర్థిక లావాదేవీలను సక్రమంగా నిర్వహించి మహిళలను లక్షాధికారిగా తీర్చిదిద్ద వలసిన బాధ్యత వివో ఏలపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సంఘం లాభంలోకి తెచ్చి, మహిళలకు ఆర్థిక లాభాలు తెచ్చే విధంగా బ్యాంకు, శ్రీనిధి తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళలకు అందే విధంగా చూడాలని సూచించారు. మహిళలు అని రంగాల్లో ముందుండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు బాలరాజు, వైకుంఠం, జ్యోతి, వరలక్ష్మి, ఈశ్వరమ్మ ,ప్రభాకర్, అకౌంటెంట్ శారద, కంప్యూటర్ ఆపరేటర్ భాగ్య, తోపాటు మండలంలోని వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

## బైరాన్‌పల్లిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి





**చేర్యాల సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):**అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేర్యాల గాంధీ సెంటర్ నుంచి బైరాన్‌పల్లి బురుజు వరకు ఘనంగా నిర్వహించుకున్నారు.సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాన్ వెస్లీ మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ రిలీజ్‌లో నాయకత్వంలో రైతాంగ ఉద్యమంలో 10 లక్షల ఎకరాలు భూ స్వాముల నుంచి స్వాధీనం చేసుకుని పేదలకు పంచిన ఘన చరిత్రను గుర్తు చేశారు.ఈ పోరాటానికి సంబంధం లేని బిజెపి తాము వారసులమని చెప్పుకోవడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు.ప్రస్తుత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రాష్ట్రంలో 25 లక్షల ఎకరాలు భూమి ఉందని వాటిని నిస్సహాయులకు ఎవరు పంచే పని చేయగలరని అని ప్రశ్నించారు. కులమతాలకు అతీతంగా చేసిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. బైరాన్‌పల్లిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అర్హులైన పోరాట యోధులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మికులు, రైతులు, పేదలు, మహిళలు, మన యావత్ ప్రజాస్వామిక వర్గాల సమస్యలపై కలిసివచ్చి ఉద్యమించాలి అంటూ ప్రజలను కలిసిపోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రక్తదానం అన్నింటికైనా శ్రేష్ఠమైనది.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా

**కల్హేర్ ర్. 16. సెప్టెంబర్ ట(ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో దేశ ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, మండల అధ్యక్షులు సింగోల్ దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బిబి పాటిల్, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు రాథోడ్ పాల్గొన్నారు.బీజేపీ కార్యకర్తలు బీజేపీ కార్యకర్తలు, మోడీ అభిమానులు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ హృదయ సంబంధిత సమస్యల నివారణకు, కొత్త రక్తం ఏర్పడి వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ముఖ్యంగా ఆపదలో ఉన్న వారికి అత్యవసర చికిత్సల కొరకు మన రక్తం ఉపయోగపడి మరొకరికి ప్రాణదానం అయ్యే అవకాశం ఉంటుందని, కార్యక్రమాన్ని నిర్వహించిన బీజేపీ కార్యకర్తలను అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి అనంతరావు



కులకర్ణి,జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహ రెడ్డి, శంషాబాద్ రాజు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్,బస్వారాజ్ చాప్ట కార్యదర్శులు భూమయ్య,అరుణ్ రాజ్, సర్పంచ్ విఠల్, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, కో కన్వీనర్ సాయి,నాగల్గిద్దా, సిర్గాపూర్ మండల అధ్యక్షులు రాజశేఖర్, శంకర్ పాటిల్, సిదయ్య స్వామి, కిసాన్ మోర్చా దశరథ్, పార్టీ ప్రధాన కార్యదర్శులు సచిన్, కానికేందర్, సగుణాకర్, మేకల జ్ఞానేశ్వర్, కమ్మ సాయి మోహన్, సాయందర్,అంజన్న, నవీన్, భూంరాజ్, యాదగౌడ్, అశోక్, వెంకటేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# వినయం విధేయత సత్ప్రవర్తన నేర్పేది స్థలం కళాశాల..

విద్యార్థులకు వెల్కం పార్టీ. లో కల్హేర్ ర్
ఎస్. ఐ. మధుసూదన్ రెడ్డి.


**కల్హేర్ ర్. 16. సెప్టెంబర్ (ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన లో కల్హేర్ ర్ పదవ తరగతి పూర్తి చేసుకుని నూతన ఉరవడులకు కేంద్రబిందువైన కళాశాల వచ్చిన విద్యార్థులతో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు వెల్కం పార్టీ స్వాగతం పలికిన సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ మధుసూదన్ రెడ్డి ,కల్హేర్ గ్రామం నందు మొదటి సంవత్సరం విద్యార్థుల కు వెల్కమ్ పార్టీ లో భాగం గా యస్ ఐ మధుసూదన్ రెడ్డి పాల్గొని పలు విషయాలు వెల్లడించారు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని , ఉన్నత విలువలతో ఉండాలి ఇంటర్మీడియట్ అనేది జీవితంలో స్థిర పడడానికి మొదటి మెట్టు అని చెప్పడం జరిగింది. ఇంటర్మీడియట్ అనేది యువత చెడు అలవాట్లు కి ,ఆకర్షణ కి తేడా తెలియని వయసు అని,యువత చెడు మార్గము లో కాకుంట మంచి మార్గం




వైపు వెళ్ళాలి అని చెప్పడం జరిగింది . లెక్చరర్స్ చెప్పే సబ్జెక్టు లను ఎప్పటి కి అప్పుడు నేర్చుకొని ,అర్థం కాని వాటిని వెంటనే అడి తెలుసుకోవాలి అని చెప్పడం జరిగింది కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపల్ విజయ్ రావు గారు మరియు లెక్చరర్స్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# పొగాకు ఉత్పత్తులు వాడకం, ఆరోగ్యానికి హానికారం

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం.
జిల్లా పొగాకు నియంత్రణ మండలి
సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి



**కల్హేర్ ర్ 16 సెప్టెంబర్ ట.ప్రజా జ్యోతిఈ** సంగారెడ్డి జిల్లాలోని పట్టణ ప్రాంతమైన నరకం నియోజకవర్గంలో పొగ కోతిపత్తులు వాటి యొక్క అనార్థాలు వాటి యొక్క కష్టాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది . అధికారులు మాట్లాడుతూ అతిక్రమిస్తే రెండేళ్ల జైలు ౨ జిల్లా పొగాకు నియంత్రణసూపెర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి నారాయణఖేడ్జి పట్టణంలోన పొగాకు నియంత్రణ పైన ర్యాలీ మరియు ప్రతిజ్ఞ చేసినారు. పలు విద్య సంస్థల సందర్శించి విద్యార్థి విద్యార్థులకు పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరించారు సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి. స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాల నందు పొగాకు ఉత్పత్తులు వాడకుండా అవగాహన కల్పించడం జరిగింది బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమని, అతిక్రమిస్తే జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష తప్పదని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి విష్ణువర్ధన్రెడ్డి హెచ్చరించారు. పట్టణంలో నిపరిధిలోనే పలు పాన్ షాపులు సందర్శించడం జరిగింది సందర్శించడం జరిగింది చౌరస్తాలో 18 సంవత్సరాలు పిల్లలకు పొగాకు వస్తువులు అమ్ముతుండగా పట్టుకొని షాప్ వారికి కోపట చట్టం 2003సెక్షన్ 6 బి ప్రకారము 200 రూపాయల జరిమానా విధించడంజరిగింది ఈ ప్రదేశాల్లో, పరిసర ప్రాంతాల్లో ధూమపానం చేస్తున్న వారికిఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, ప్రచారంపై ప్రభుత్వం నిషేధం విధించింద న్నారు. 18 ఏళ్లలోపు వారికి పొగాకు వస్తువులను అమ్మరాదని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు ధూమపానం సేవించడం, ఉత్పత్తుల అమ్మకం నిషేధమని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది షాపు వారు పాలుగోన్నారు

## జిన్నారం మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన ఊట్ల మత్స్యశాఖ సంఘం నాయకులు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** జిన్నారం మున్సిపల్ పరిధిలోని చెరువులు, కుంటలను అక్రమాలకు గురికాకుండా కాపాడాలని ఊట్ల మత్స్యశాఖ సంఘం నాయకులు కమిషనర్ ను కోరారు, అనంతరం కమిషనర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ చెరువుల సంరక్షణలో అధికారులు, ప్రజలు కలిసి ముందడుగు వేస్తేనే మత్స్యకారులకు శాశ్వత భరోసా లభిస్తుందని, చెరువులపై అక్రమ కబ్జాలు, కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,చెరువుల రక్షణతోపాటు చేపల పెంపకం ద్వారా మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, ప్రధాన కార్యదర్శి పూజారి బిక్షపతి, ఉపాధ్యక్షులు కప్పర మహేష్, బోగురు బాల్లేష్ ముదిరాజ్, డైరెక్టర్ లు బోగురు మల్లేష్, పూజారి శ్రీను, సుంకర బోయిన కృష్ణ, పూజారి శివరాజ్, పుట్టి బాబు, శిరుమని మల్లేష్, సుంకర బోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు నిరంతర వైద్య సేవలు అందాలి

ఆసుపత్రినీ ఆకస్మిక తనిఖీ
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి నిరంతరం వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులు తిరిగారు. సిబ్బంది హాజరు పట్టిక, స్టాక్ రిజిస్టర్, రోగులకు చికిత్స పొందే వార్డులను పరిశీలించారు. అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత నాణ్యత గల సేవలను అందించడంపై దృష్టి సారించిన నేపథ్యంలో, ప్రభావవంతమైన వైద్య సంరక్షణ లభించేలా చూడాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ పావని, సంబంధిత వైద్య అధికారులు ఉన్నారు.

# పొంగిపొర్లుతున్న కన్సాన్ పల్లి పెద్ద చెరువు

**-ప్రమాదకర స్థాయిలో అలుగు పోర్లడంతో అటువైపు ఎవరు వెల్లక వెలవెల బోతున్న నీటి అందాలు**

**-గతంలో అలుగు పోసినపుడు పెద్ద చెరువు వద్ద నెలకొన్న సందడి**




**అందోలు, ఆగస్టు 16, (ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కన్సాన్ పల్లి పెద్ద చెరువు ప్రమాదకరస్థాయిలో పొంగిపొర్లుతుంది. ఆగస్టు నెలలోఎడతెరపి లేని వర్షాల కారణంగా చెరువులోకి నీరు భారీగా వచ్చి చేరింది. భారీ వర్షాలకు పెద్ద చెరువు ఆగస్టు లోనే పరిమిత స్థాయిలో అలుగు పోసింది. కానీ సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పెద్ద చెరువు ఉద్ధృతంగా పొంగి ప్రమాదకర స్థాయిలో అలుగు పారుతుంది. ఇటీవల కురిసిన కురిసిన వర్షాలకు పెద్ద చెరువు అలుగు పోసినప్పుడు గ్రామస్తులంతా అలుగు వద్దకు చేరుకొని సెల్ఫీలు దిగడం, అలుగు పైనుంచి జాలు వారుతున్న నీటి అందాలను తమ చరవానుల్లో బంధించడం, చేపలు పట్టడం చేస్తూ.. నీటి అందాలను ఆస్వాదిస్తు చెరువు వద్ద ఉల్లాసంగా గడిపారు. కానీ అందుకు భిన్నంగా సోమవారం రాత్రి చెరువు ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి వచ్చిన వరద తాకిడితో పెద్ద చెరువు ఉధృతంగా ప్రమాదకర స్థాయిలో అరమీటరు లోతు ప్రవహిస్తుండడంతో అటువైపు గ్రామస్తులు యువకులు సైతం వెళ్లడానికి జంకుతున్నారు. కట్టపై నుంచి పొర్లుతున్న వరద నీరు పెద్ద చెరువులో నీటి నిలువ సామర్థ్యాన్ని కాపాడే కట్టకు ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా చెరువు నిర్మాణ సమయంలో పెద్ద చెరువుకు రెండు అలుగులను ఏర్పాటు చేశారు. అయితే రాత్రి కురిసిన భారీ వర్షానికి పెద్ద చెరువు ప్రమాదకర స్థాయిలో అలుగు పోస్తుంది. పెద్ద చెరువు నుండి మత్తడి దుంకుతున్న నీరు అరమీటరు లోతుగా ప్రవహిస్తూ అలుగు ప్రాంతానికి అనుకొని ఉన్న కట్టపై నుంచి పొర్లుతున్నది. అలుగు ప్రాంతంలో తక్కువ ఎత్తులో ఉన్న కట్టను ఆనుకొని ఉన్న పంటచేల నుంచి కిందికి నీరు దుంకుతున్నది. పెద్ద చెరువు ఇంత ఉధృతంగా ప్రమాదకర స్థాయిలో అలుగు పోయడం గతంలో తాము ఎప్పుడూ చూడలేదని గ్రామస్తులు అంటున్నారు. మంగళవారం ఉదయం వర్షం తగ్గడంతో అలుగు ఉధృతి కొంచెం తగ్గినప్పటికీ మళ్లీ భారీ వర్షం కురిస్తే కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని చర్చించుకుంటున్నారు. ఈ విషయమే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక పరేషాన్

**-గత పది రోజులుగా ఆన్లైన్ లో కనిపించని అందోల్ సాండ్ బజార్**

**-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం కేటాయిస్తున్న ఇసుక అంతంత మాత్రమే**

**-ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు**



TGMDC SAND BAZAAR
Telangana Mineral Development Corporation (TGMDC)
Department of Industries & Commerce

Sri. A. Revanth Reddy, Hon'ble Chief Minister, Government of Telangana
Sri. Gaddam Vivek Venkatswamy, Hon'ble Minister for Mines & Geology, Government of Telangana
Sri. Anil Kumar Eravathri, Hon'ble Chairman, TGMDC Ltd.

HOME | SAND BAZAAR BOOKINGS | DOORSTEP DELIVERY - STOCKYARDS | MY ORDERS | VERIFY PAYMENT STATUS | MY ACCOUNT

User ID :

OWN TRANSPORT BOOKING

| Action | District | Sand Bazaar | Sand Unit Price (Rs.) | Available Quantity (MT) |
|---|---|---|---|---|
| Select | JAGITHYAL | Jagityal SB coarse | 1,400.00 | 1,000.00 |
| Select | KHAMMAM | Kusumanchi SB Fine | 1,300.00 | 196.00 |
| Select | RANGA REDDY | Vattinagulapally SB Coarse | 1,600.00 | 9.00 |
| Select | RANGA REDDY | Vattinagulapally SB Coarse SCap | 1,600.00 | 100.00 |

2025 ©Copyright © SSMMS All Rights Reserved.

Designed & Developed By TGOnline

**అందోలు, సెప్టెంబర్16, (ప్రజా జ్యోతి):** అందోలులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక పరేషాన్ పట్టుకుంది. భారీగా పెరిగిన డిమాండ్ తో దళారులు ఇసుక ధరను అమాంతం పెంచి అమ్ముతున్నారు. ప్రస్తుతం ఒక మెట్రిక్ టన్ ఇసుక మార్కెట్లో రూ.3000 లుగా పలుకుతుంది. అధిక ధరను వెచ్చించి కొనేందుకు సిద్ధపడినా ఇసుక మార్కెట్లో అందుబాటులో ఉండదం లేదు. ఇటీవల మంత్రి దామోదర రాజనర్సింహా సంగారెడ్డి జిల్లాలో మొదటి సాండ్ బజార్ ను ప్రారంభించారు. గత పది రోజులుగా ఆందోల్ సాండ్ బజార్ ఆన్లైన్లో ఉంచకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రతిరోజు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ నిరుత్సాహంగా వెనతిరుగుతున్నారు. అధిక ధరను చెల్లించి ప్రైవేట్ లో కొనడానికి సిద్ధపడినా ఇసుక అందుబాటులో ఉండక.. ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుందనుకున్న 40 మెట్రిక్ టన్నుల ఇసుక అందక.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు సజావుగా ముందుకు సాగడం లేదు. అందోలులో సాండ్ బజార్ మొదలైనప్పటి నుండి కేవలం రెండు, మూడు పర్యాయాలు 100 మెట్రిక్ టన్నుల చొప్పున ఆన్లైన్లో ఉంచారు. అందోలు నియోజకవర్గానికి దాదాపు 3500 ఇండ్లు మంజూరవగా ఒక్కో ఇంటికి ప్రభుత్వం తక్కువ ధరకు 40 మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరా చేసేందుకు 1,40,000 మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం కానుంది. అయితే ప్రభుత్వం హామీ మేరకు ఇసుక సరఫరా అందుబాటులోకి రావడం లేదు. ఈ విషయంలో ఇందిరమ్మ లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. మంత్రి దామోదర రాజనరసింహా చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుతున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న సాండ్ బజార్లలో దళారులదే పై చేయి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇసుకను అందించాలన్న సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్లలో దళారులదే పై చేయిగా కనిపిస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం కేటాయించిన ఇసుక తక్కువ మొత్తంలో బుకింగ్ అవకాశం ఇస్తూ దళారులకు బల్క్ లో ఎక్కువ మొత్తంలో బుకింగ్ అవకాశం కల్పిస్తున్నారు. దీనిని అదునుగా చేసుకొని దళారులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక బజారులలో కమర్షియల్ విభాగంలో తక్కువ ధరకు రూ.1600 లకే ఇసుకను కొని మార్కెట్లో ఎక్కువ ధరకు రూ.3000 వేలకు అమ్ముతూ లాభాలు గడిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ల సంకల్పం సిద్ధించాలన్నా.. కమర్షియల్ విభాగంలో తక్కువ ధరకు ఇసుకను కొని మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముతున్న దళారుల ఆట కట్టించాలన్నా.. ప్రభుత్వం కమర్షియల్ విభాగంలో ఇసుకను అందించడం ఆపివేసి, కేవలం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం నిర్దేశించిన ఇసుక సరఫరా చేసిన తర్వాతనే కమర్షియల్ విభాగంలో ఇసుకను అందుబాటులో ఉంచాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

## మతసౌహార్దానికి ప్రతీక మిలాద్-ఉన్-నబీ

**పటాన్‌చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి**



**టాన్‌చెరు/ప్రజాజ్యోతి** సమాజంలో శాంతి, సోదరభావం, మతసౌహార్ద్రం నెలకొల్పడానికి మతపరమైన పండుగలు పాత్ర పోషిస్తాయని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు ఫేజ్-2 డబుల్ బెడ్రూం ప్రాంగణంలో సోమవారం ఘనంగా నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ మిలాద్-ఉన్-నబీ ప్రవక్త హజ్రత్ మహమ్మద్ ప్రవక్తవారి జన్మదినోత్సవంగా జరుపుకుంటారని, ఈ వేడుకలు మతసౌహార్ద్రం, శాంతి, సోదరభావం, త్యాగం వంటి విలువలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఇలాంటి వేడుకలు సమాజంలో సానుకూల వాతావరణాన్ని తీసుకువస్తాయని, వివిధ మతాలకు చెందిన ప్రజలు పరస్పరం గౌరవం చూపుతూ జీవిస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రవక్త జీవన విలువలు ఈనాటి తరానికి మార్గదర్శకాలని ఆయన అన్నారు, ముఖ్యంగా యువత సమాజంలో ఐక్యతను నెలకొల్పడంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రేమ, కరుణ, సహనం వంటి విలువలను అలవరచుకోవడంలో ఈ వేడుకలు ప్రత్యేకమైన స్థానం కలిగివున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి రెడ్డి, బీఆర్ఎస్ యూత్ నాయకులు సాయి చరణ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు బీఆర్ఎస్ నాయకులు, డబుల్ బెడ్రూం సెక్టార్ ఇన్‌ఛార్జిలు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**రాయికోడ్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని రాధాకృష్ణ మెమోరియల్ హై స్కూల్ లో మంగళవారం సైబర్ నేరాలు, సెల్ ఫోన్ వినియోగం పై విద్యార్థులకు స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తుపదార్థాలు, డ్రగ్స్ తదితర అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఆధునిక కాలంలో సెల్ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నారని, ప్రతిదీ కూడా ఫోన్ నెంబర్ తో లింక్ ఉండడంతో దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి తల్లిదండ్రులకు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలన్నారు.ఏ ఆపద సమయంలోనైనా టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 100 లకు ఫోన్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశం, ఇంచార్జ్ మన్నేరం, ఉపాధ్యాయులు అల్లావుద్దీన్, శశి కుమార్, నరసింహులు, లావణ్య, రేబేకా,మధు, పరుషోత్తం తదితరులు ఉన్నారు.

# అమీన్‌పూర్ మీదుగా రింగ్‌రోడ్‌కు నేరుగా రహదారి

పనులు త్వరలో ప్రారంభం : ఎంపీ రఘునందన్ రావు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** లింగంపల్లి చౌరస్తా నుంచి అమీన్‌పూర్ మీదుగా సుల్తాన్‌పూర్ రింగ్‌రోడ్ ఎగ్జిట్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించనున్నట్లు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. శనివారం ఆయన కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో కలిసి రహదారి నిర్మాణానికి కావలసి న స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ చిన్న వాగు ఆక్రమణలను తొలగించి, అక్కడ వంతెన (బ్రిడ్జి) నిర్మాణం చేపట్టాలని సూచించారు. అమీన్‌పూర్‌కు నేరుగా హైవే సౌకర్యం కల్పించడానికి ఈ రహదారి కీలకమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ తెలిపారు, ఇంకా వాయిదా వేయలేమని స్పష్టం చేశారు. అదేవిధంగా బిహెచ్ఈఎల్ చౌరస్తా వద్ద హైవే నుంచి రింగ్‌రోడ్‌కు నేరుగా రహదారి నిర్మాణమే ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. రహదారి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని కమిషనర్‌ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారని, వెంటనే సంబంధిత అధికారులను కార్యాచరణ ప్రారంభించమని ఆదేశించారని ఎంపీ తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్, బొల్లారం ప్రజలతో పాటు శేరిలింగంపల్లి వాసులకు కూడా రింగ్‌రోడ్ ప్రయాణం మరింత సులభతరం కానుందని రఘునందన్ రావు పేర్కొన్నారు.ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షలను నెరవేర్చడం తన ప్రధాన ధ్యేయమని, పార్లమెంట్ సభ్యుడిగా అభివృద్ధి పనులపై నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని హామీ ఇచ్చారు.

# పెద్ద శంకరంపేటలో తాగునీటి సమస్య

తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు...



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిటీ** పెద్ద శంకరంపేట్ మండలంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. మిషన్ భగీరథ ద్వారా సరఫరా కావాల్సిన తాగునీరు గత ఇరవై రోజులుగా రాకపోవడంతో పట్టణం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు ఇళ్లకే నీరు వచ్చే విధంగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ఇప్పుడు పూర్తిగా ఆగిపోవడంతో, ప్రజలు తిరిగి పాత రోజుల మాదిరి ట్యాంకర్లు, జెట్ పంపులు, ఆధారంగా నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజూ ఉదయం నుంచి మహిళలు, చిన్నపిల్లలు తాగునీటి కోసం పాత్రలు పట్టుకుని గంటల తరబడి క్యూలలో నిలబడుతున్నారు. ఇంటి పనులు, రోజువారీ జీవన విధానమే కాకుండా, చిన్నారుల సంపాదించే కార్మికులు కూడా నీటి కోసం సమయం వృథా చేసుకోవాల్సి వస్తుండటంతో ఉపాధి కోల్పోతున్నారని బాధపడుతున్నారు. ప్రజలు చెబుతున్నదేమిటంటే గతం పది సంవత్సరాలు పరిపాలన చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం మిషన్ భగీరథ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసింది. ఇళ్లకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు మళ్లీ నీళ్ల కోసం కష్టాలు పడుతున్నామని, ఇరవై రోజులు గడిచినా అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం" అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నాయకులు కూడా ఈ సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులను కోరుతున్నారు. లేకపోతే ఆందోళనలు చేపట్టే అవకాశముందని హెచ్చరిస్తున్నారు...

# మనఃరాబాద్ వ్యవసాయా అధికారి వివరణ



కలకల్ ముప్పిరెడ్డిపల్లి, సీడ్ పరిశ్రమలకు ఎవరైతే పేర్లు రాయలేదు తప్పకుండా ఆసిడ్ పరిశ్రమలపై చర్యలు తీసుకొని సీట్ పరిశ్రమల యజమాన్యాలపై చర్చించి సీట్ పరిశ్రమల బయట పేరు నమోదు చేసే విధంగా చూస్తాం ఒకవేళ సీట్ పరిశ్రమ యజమాన్యాలు పేర్లు నమోదు చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని వ్యవసాయ అధికారి ప్రవంతి తెలిపారు

# శ్రీ శ్రీ సేవ లాల్ మహారాజ్,జగదాంబ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

సూర్యం చౌహాన్,తిరుపతి రాథోడ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 16:** బంజారా, లంబాడాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సేవ లాల్ మహారాజ్ జగదాంబ మాత యొక్క మాల లు ధరించిన లంబాడీలు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం భీక్య గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సేవాలాల్ జగదాంబ గుట్ట ఆలయంలో వేసుకోవడం జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు సూర్యం చౌహాన్, గురు మహారాజులు రవి నాయక్, శ్రీనివాస్ చౌహాన్,పాండు నాయక్, తిరుపతి రాథోడ్ తదితరులు కన్య మహారాజులు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క మాల మహారాష్ట్ర లో పౌరా దేవి ఆలయంలో 21 రోజుల తర్వాత మాల తీసివేయడం జరుగుతుంది అని అన్నారు,శ్రీ శ్రీ సేవ లాల్ మహారాజ్, జగదాంబ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలి అని కోరుకున్నట్లు వారు తెలిపారు,

## జంగం శివకుమార్ ను పరామర్శించిన క్రాంతి కిరణ్



**రేగోడ్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16** రేగోడ్ మండల కేంద్రంలోని గజవాడ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం శివకుమార్ స్వామి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారి వెంట మెదక్ జిల్లా సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు సుంకే రమేష్. మండల సర్పంచ్ ఫోరం రవీందర్, మాజీ సర్పంచ్ గుర్నాథ్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ రెడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్ దత్త రెడ్డి







**రేగోడ్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16** రేగోడు మండలంలోని కొండాపురం జ్యగిరాల చెరువును మంగళవారం నాడు రేగోడు తాసిల్దార్ దత్త రెడ్డి తన సిబ్బందితో చెరువును పరివేక్షించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటకు రావద్దని ప్రజలు జాగ్రత్త ఉండాలని కోరడం జరిగింది భారీ వర్షాలతో చెరువులు కుంటలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు కొండాపూర్ పెద్ద చెరువు పొంగి మరియు రేగోడు మంబోజి చెరువు నిండి నందున రేగోడు నుండి మర్పల్లి రోడ్డు వెళ్లే మార్గము రోడ్డు బంద్ చేసినందున మరియు కొండపూర్ రోడ్ జగిర్యల్ రోడ్ బంద్ చేసినందున ప్రజలు వెళ్లకూడదని తాసిల్దార్ దత్తారెడ్డి ఆర్ ఐ విజయలక్ష్మి సిబ్బంది ఉన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాత అతలాకుతలం



**ప్రజా జ్యోతి రేగోడు:** మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు హరిగోస పడుతున్నారు అకాల వర్షాలతో రైతుల పంటను కాపాడుకునేందుకు నానా విధాల ప్రయత్నించిన వరద నీటితో పంటలను నాశనం చేసిన పత్తి పెసర మినుము కంది వరి పంటలు నీట నీట మునిగి రైతుకు కన్నీటిని మిగిల్చాయి. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు రైతులు తెలియజేస్తున్నారు